క్లుప్తంగా

ఆస్పత్రుల్లోనే కాన్పులు సురక్షితం



పాన్‌గల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు సురక్షితమని పీహెచ్‌సీ డాక్టర్ చిరంజీవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కదిరెపాడుకు చెందిన రమ్యకు సాధారణ కాన్పులో మగ బిడ్డకు జన్మనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. కాన్పు అయిన మహిళకు కేసీఆర్ కిట్టు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. గర్భిణులు పీహెచ్‌సీలోనే కాన్పులు చేయించుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దోమల నివారణ మందు పిచికారీ



పాన్‌గల్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జిల్లా టీం ఆధ్వర్యంలో మంగళవారం దోమల నివారణ మందులను పిచికారీ చేశారు. దీంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు, వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసులు, విద్యాలయం ఎస్‌ఓ హేమలత, వైద్య సిబ్బంది గంధంరాజు, సతీష్‌కుమార్, విద్యాలయం ఆరోగ్య కార్యకర్త చిన్నమ్మ పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో తనిఖీ



పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని వైన్‌షాపుల్లో మద్యం తనిఖీలు నిర్వహించామని కొత్తకోట ఎక్సైజ్ ఎస్‌ఐ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అన్ని మద్యం షాపుల్లో కల్తీ నివారణ కోసం లిక్కర్ సాంద్రత పరీక్షలు నిర్వహించామని చెప్పారు. మద్యం షాపుల్లో నాణ్యమైన మద్యమే అమ్ముతున్నారని, కల్తీ లేదన్నారు.

బీసీ అభ్యర్థిని గెలిపించాలి



పెబ్బేరు రూరల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు బహుజనులంతా ఐక్యం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఘనపురం కృష్ణ పిలుపునిచ్చారు. శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురంలో బీఎస్పీ ఉపాధ్యక్షుడు గుడిసె ధర్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా బడుగు బలహీన వర్గాల వారు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బహుజన కవి గాయకులు శ్రీను, ఎంపీటీసీ గుడెం ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి రాజు, రాము, పవన్, విష్ణు, దేవదాసు, సుమన్‌యాదవ్, ఆంజనేయులుయాదవ్, రాఘవేంద్ర, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతగా పనులు



ఖిల్లాఘనపురం: మండలంలోని గట్టుకాడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ గ్రామంచాయతీ భవనాన్ని నాణ్యతతో నిర్మిస్తున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కబీర్‌దాస్ తెలిపారు. మంగళవారం గ్రామ పంచాయతీ భవనం చెత్తు నిర్మాణం చేశారు. పనులను పరిశీలించిన ఆయన అక్కడే ఉండి సర్పంచ్ దేవేందర్‌తో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో పంచాయతీ భవనం లేక సమావేశాలు నిర్వహించుకోవడం, ఎవరైన అధికారులు వస్తే కూర్చోవడానికి కూడా ఇబ్బంది మారిందన్నారు. భవన నిర్మాణం పూర్తయితే అలాంటి సమస్యలు ఉత్పన్నం కాదని తెలిపారు.

ఓటు వజ్రాయుధం

ఆత్మకూర్: ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సి వసంత, వైస్ ప్రిన్స్‌పాల్ రాధిక అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగ ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు షకీల్‌అహ్మద్, చక్రపాణిరెడ్డి, గోపాల్, ఏవీ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



దుప్పల్లిలో..



అమరచింత సంతోష్‌నగర్‌లో..



కొత్త సూగూర్‌లో..



కొత్తకోటలోని 8వ వార్డులో..

కొలువుదీరిన గణనాథులు

సాక్షి, నెట్‌వర్క్: వినాయక నవరాత్రుల సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న సోమవారం గణనాథులు కొలువుదీరారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఉదయం నుంచి మండపాలను తయారు చేయడంలో అందరు నిమగ్నమయ్యారు. కొన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు మట్టి విగ్రహాలను పంపిణీ చేసి పర్యావరణంపై అవగాహన కల్పించారు. యువకులు ఉత్సాహంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోలీసులు మండపాలకు జియో ట్యాగింగ్ చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పూజల్లో జెడ్పీ చైర్మన్ వామన్‌గౌడ్ వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బచ్చు రాము, అవోపా, కౌన్సిలర్ బండారు కృష్ణ కొండ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుఖేశిని దంపతులు, గాయత్రి రవియాదవ్ దంపతులు, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి దంపతులు, ఎస్‌ఐలు మంజునాథ్ రెడ్డి, వేణు, సాయివెంకట్‌రెడ్డి, మాణిక్యం బాబు, రాంరెడ్డి, బిల్ల బాలక్రిష్టారెడ్డి, వెంకట్‌రావు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న గట్టుయాదవ్



పాన్‌గల్‌లో..



వనపర్తిలోని పాతకోటలో..



ఆత్మకూర్‌లో..



సూగూరులో..



కనిమెట్టలో..



అప్పారెడ్డిపల్లి..



వీపనగండ్లలో..



వనపర్తిలోని 32వ వార్డులో..



ఆత్మకూర్‌లోని బీసీ కాలనీలో..

తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

గోపాల్‌పేట: ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీ సంధ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు యాజమాన్య పద్ధతులకు అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు ఎంపీపీ సంధ్య మాట్లాడుతూ పైప్‌లైన్లు పగిలిపోయి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, సమస్య పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వాటర్‌మెన్‌కు పైప్‌లైన్ల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు సంబంధించి ప్రత్యేక డాక్టర్ వస్తారని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, వైస్ ఎంపీపీ శేఖర్, ఎంపీడీఓ ఉసేనప్ప, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

నాయీబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

పెబ్బేరు రూరల్: వనపర్తి మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రఘు అధ్వర్యంలో మంగళవారం మండలంలోని అంకూర్‌లో నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహలంక నరేందర్, ఉపాధ్యక్షుడిగా అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా వెంకటేష్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసులుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు ఆయన తెలిపారు. అనంతరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులును శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నరేష్, శివుడు, ధనరాజు, భాస్కర్, శివుడు, సురేష్, గోపాల్ పాల్గొన్నారు.

నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో మంగళవారం మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అశన్న ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో క్షౌర వృత్తిని గుర్తించి పోస్టల్ స్టిక్కర్‌ను విడుదల చేయడం గర్వించదగిన విషయమన్నారు. రాష్ట ప్రభుత్వం కూడా తమను గుర్తించి దేవాదాయ శాఖలో డైరెక్టర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహులు, శ్రీనివాసులు, అంజనేయులు, హరి పాల్గొన్నారు.



అంకూర్‌లో నూతన కమిటీని సన్మానిస్తున్న మండల నాయకులు

ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మె



మదనాపురంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించే వరకు సమ్మెను కొనసాగిస్తారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు అలివేల, అనురాధ, సరళ, మాధవి, వరలక్ష్మి, చెన్నమ్మ పాల్గొన్నారు.

అమరచింత: తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగేంద్రమ్మ, మంజుల, వజ్రమ్మ, పద్మ, రాధ, హేమప్రభ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న తమకు మద్దతు ప్రకటించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యుడు దేవేందర్‌యాదవ్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నియోజకవర్గ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. పనికి తగిన వేతనాన్ని చెల్లించాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్న అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

మదనాపురం: అంగన్‌వాడీ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేసి పే స్కేల్ ప్రకారం జీతం చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న దీక్షకు వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క మహేష్, వేమన్న, ఆవుల రాఘవేంద్ర, రామకష్ణ, రామచంద్రయ్య, కోటేష్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో..

చిన్నంబావి: అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేపట్టారు. అటుగా వెళ్తున్న జెడ్పీటీసీ వెంకట్రమణమ్మను వారు అడ్డగించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, తొందర్లోనే అంగన్‌వాడీల సమస్యలను సైతం రాష్ట ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

వనపర్తి టౌన్: రాజ్యాంగంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలని న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని డబ్ల్యూసీఎం డిగ్రీ కళాశాలలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలపై అవగాహనతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, సఖీ కేంద్రం కార్యనిర్వాహకురాలు కవిత, చిల్డ్రన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సౌజన్య, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదించాలి

పెబ్బేరు రూరల్: మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె వనపర్తిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వటం వల్ల మహిళలకు అనుకూల చట్టాలు వచ్చి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గం బిల్లును ఆమోదించడం హర్షనీయమని, లోకసభలో బిల్లు ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించండి



అమరచింత: వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ వాల్మీకి యూత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ చాంద్‌పాషాకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆసంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఎన్నికల సమయంలో వాల్మీకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి వాటిని పార్లమెంట్‌లో సమర్పించి ఆమోదించేలా ఒత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో హర్షవెంకటేష్, అంజనేయులు, వెంకటేష్, చిన్న, యాదగిరి, రమేష్, శంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కొత్తకోట: పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. మండలంలోని అమడబాకులకు చెందిన సావిత్రికి రూ.23,500, ముమ్మళ్లపల్లికి చెందిన సుశీలకు రూ.15వేలు, కొత్తకోటకు చెందిన వెంకట్‌రెడ్డికి రూ.60వేలు, ప్రభావతమ్మకు రూ.24వేలు, జమీరొద్దీన్‌కు రూ.12వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, ఆకుల శ్రీనివాసులు, గాడీల ప్రశాంత్, రాములుయాదవ్, కె.శ్రీనివాస్‌జీ, వినోద్‌సాగర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన రంగస్వామికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీ కాపీని మంగళవారం హైదారాబాద్‌లోని మంత్రుల సముదాయంలో లబ్ధిదారుడికి రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడి నిరంజన్‌రెడ్డి అందజేశారు.

కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి

కొత్తకోట రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పెద్దమందడి ఎంపీడీఓ అఫ్జల్ అన్నారు. పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైస్‌ఎంపీపీ రఘుప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలను పదేపదే చర్చించాల్సి వస్తుందని, సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీటి, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఎంపీడీఓ అఫ్జల్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తీసుకొచ్చే సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ జయశంకర్, విద్యుత్‌శాఖ ఏఈ శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు



మహిళలకు గ్యారంటీ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వీపనగండ్ల: రాష్ట్రంలో నియంత సాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీడబ్ల్యూసీ సభ్యుడు దేవేందర్‌కుమార్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది మంది సమక్షంలో సోనియాగాంధీ ప్రకటించిన ఈ పథకాలను వచ్చే ఎన్నికల్లో గెలుపొంది, మొదటి క్యాబినేట్ సమావేశంలోని అమలు కోసం సంతకాలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎంలు కుట్ర పన్ని ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చాలని వారు అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, రాష్ట మహిళా కార్యదర్శి తిరుపతమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, సుధారాణి, కృష్ణయ్యగౌడ్, రాముయాదవ్, ఎత్తం కృష్ణయ్య, బీరయ్యయాదవ్, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గంగిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు సవరించండి

పెబ్బేరు రూరల్: మండలంలోని 30 పోలింగ్ బూత్‌ల్లో చనిపోయిన వ్యక్తులను, డబుల్ ఓటర్లు, వివాహం జరిగి ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళల పేర్లను తొలగించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువత, కొత్తగా వివాహం చేసుకున్న మహిళలను ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల్లో నమోదు చేయాలని కోరారు. బీఎల్‌ఓలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున లక్ష్యం మేరకు ఓటరు నమోదు కార్యక్రమం జరగలేదని, మరోసారి ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటరు లిస్టులో తప్పులు లేకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, నాయకులు మన్యం, సహదేవుడు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రాజేంద్రప్రసాద్

ఎస్సీ వర్గీకరణపై తాత్సారం ఎందుకు?

పెబ్బేరు రూరల్: రిజర్వేషన్ల దోపిడీదారులకు బీజేపీ ప్రభుత్వం కొమ్ముకాస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు దుయ్యబట్టారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బీజేపీ.. ప్రస్తుతం సంపూర్ణ మెజార్టీతో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎందుకు పార్లమెంటులో బిల్లు పెట్టడం లేదో సమాధానం చెప్పాలన్నారు. వారి దీక్షకు సావిత్రి బాయ్ పూలే మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సైదమ్మ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో గంధం గట్టయ్య, మంద రాములు, మీసాల నాగరాజు, పరశురాములు, వేవని మహేష్ పాల్గొన్నారు.



వనపర్తిలో రిలే దీక్షలు చేస్తున్న నాయకులు